అంగన్‌వాడీ టీచర్ల ధర్నా



నాగర్‌కర్నూల్ పాత కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నాగర్‌కర్నూల్‌రూరల్: అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నిరవధిక దీక్ష గురువారం నాటికి నాల్గో రోజుకు చేరుకుంది. జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మద్దతు తెలిపారు. అనంతరం పాత కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, నాయకురాలు వెంకటమ్మ, అంజనమ్మ, జయమ్మ, కౌసల్య, సుగుణ, అనురాధ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

బల్మూర్: సీడీపీఓ కార్యాలయాన్ని అంగన్‌వాడీ టీచర్లు ముట్టడించారు. బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగార్జున, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యానాయక్‌లు మద్దతు తెలిపారు.

కల్వకుర్తిరూరల్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మద్దతు ప్రకటించారు.



బల్మూరులో..

పెద్దకొత్తపల్లి: ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఈశ్వర్ అన్నారు.

తెలకపల్లి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

తాడూరు: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్ మద్దతు తెలిపారు.

నాబార్డు ఏజీఎం పీఏసీఎస్ సందర్శన

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్)ను గురువారం నాబార్డు ఏజీఎం రాజీవ్‌మోహన్, మేనేజర్ స్వప్నిల్, డీసీసీబీ ఏజీఎం రాజు సందర్శించారు. రైతులకు అందిస్తున్న పంట, దీర్ఘకాలిక రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు తదితర రికార్డులను వారు తనిఖీ చేశారు. అదేవిధంగా బ్యాంక్ నుంచి అందుతున్న ఇతర సేవలను వారు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న పీఏసీఎస్ భవనం, అదేవిధంగా గోదాం నిర్మాణాలను వారు పరిశీలించారు. పీఏసీఎస్



పీఏసీఎస్‌ను సందర్శించిన నాబార్డు ఏజీఎం రాజీవ్‌మోహన్

చైర్మన్ సత్తు భూపాల్‌రావు, అచ్చంపేట డీసీసీబీ మేనేజర్ భూపాల్‌రెడ్డి, సీఈఓ రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

లింగాల: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు గురువారం సీహెచ్‌సీ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆస్పత్రి వైద్యాధికారి శివశంకర్‌కు సమ్మె నోటీసుతో పాటు పలు డిమాండ్ల కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ నెల 25 తర్వాత నిరవధిక సమ్మె చేస్తామని బ్రాంచి అధ్యక్షుడు ఈశ్వరయ్య వివరించారు. వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని, మూడు నెలల పెండింగ్ వేతనాలతో పాటు జీవో 60 ప్రకారం అన్ని డిమాండ్లను అమలు చేయాలని ఆయన కోరారు. కార్మికులు బాలరాజు, భీమసేన, చంద్రకళ, నిర్మల. మంజుల, రామేశ్వరమ్మ, గీత, మల్లమ్మ, అరుణ, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా షీ టీంలు

బిజినేపల్లి: మహిళలకు అండగా షీటీంలు పనిచేస్తున్నాయని షీ టీం ఇన్‌చార్జ్ విజయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పాలెం ప్రభుత్వ కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అమ్మాయిలపై వేధింపులు, చదువు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్100కు ఫోన్ చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ విద్యారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్‌గౌడ్, షీ టీం బృందం, పాల్గొన్నారు.

సనాతన ధర్మంపై విష ప్రచారం తగదు

మన్ననూర్: వేల సంవత్సరాల చరిత్ర కలిగిన సనాతన ధర్మంపై రాజకీయనాయకులు విష ప్రచారం చేయడం తగదని విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు సంబు వెంకటరమణ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. దేశంలో కోట్ల మంది ప్రజలు అనుసరిస్తున్న హిందుత్వ విధానాలను విమర్శించే హక్కు ఎవరికి లేదన్నారు. పాలకుల అవినీతి పక్కదారి పట్టించేందుకే హిందుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాపోయారు. సమావేశంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం రీజనల్ చైర్మన్ సత్యనారాయణ, కవి గాయకుడు నర్సింహ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష

పెంట్లవెల్లి: త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజు గురువారం కొనసాగింది. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో మండల అధ్యక్షుడు బత్తిని కురుమయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బత్తిని రాముడు, వడ్డెమాన్ రాముడు, మోహన్, రామకృష్ణ, కురుమయ్యలు పాల్గొన్నారు.

అమావాస్య పూజలు

పెంట్లవెల్లి: మండల కేంద్రంతో పాటు మంచాలకట్ట, గోపులాపూర్ గ్రామాల్లో అమావాస్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆకుతోట అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల భక్తులు ఆలయంలో భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకుడు లోకేశ్వరయ్య, భక్తులు పాల్గొన్నారు.

కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని జప్తీ సదగోడులో గత నెల 26న రాత్రి బోరు మోటారు కేబుల్ వైర్‌తో సహా గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామానికి చెందిన దుద్దు శ్రీను గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంకిరెడ్డిరాఘవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపూర్ తండాలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. తండాలో అనారోగ్యంతో బాధపడుతున్న 9 మందికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.45 వేలు ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా రూ.1.50లక్షలతో ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నిజాముద్దీన్, శంకర్‌నాయక్, అనీల్‌గౌడ్, సంతోష్, భాస్కర్, తిరుపతి, జైపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఇస్తారీ, జంగయ్యగౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



కొల్లాపూర్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 18 నుంచి 22 వరకు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసనలు చేపడుతునట్లు మాలమహనాడు జిల్లా అధ్యక్షుడు కలమంద శేఖర్ అన్నారు. గురువారం పట్టణంలో చలో ఢిల్లీకి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. దళితులను విడదీసేందుకు కొన్ని రాజకీయ పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, వెంకట్, రాజు, శ్రీనివాసులు తదితరులున్నారు.

ఎమ్మెల్యే అవినీతిని బయటపెడతాం



అచ్చంపేట రూరల్: ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణల అక్రమ ఆస్తులు, అవనీతిని ప్రజల ముందు ఉంచుతామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవని సతీష్‌మాదిగ అన్నారు. గురువారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే గువ్వల కూలీ బిడ్డ పేరుతో అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. తాజా, మాజీ ఎమ్మెల్యేలిద్దరూ ఆస్తుల వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. ఈనెల 24న అచ్చంపేటలోని అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం వద్ద ప్రజాదర్బార్‌లో తేల్చుకుందామని సవాల్ విసిరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలాజీ, రేణయ్య, రవీందర్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదుపై గురువారం విద్యార్థులకు నోడల్ ఆఫీసర్ ఎంపీ రామ్మోహన్ అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్, అధ్యాపకులు ఉన్నారు.

సీజేఆర్ అరెస్టుపై నిరసన

కొల్లాపూర్: కాంగ్రెస్ పార్టీ నేత చింతలపల్లి జగదీశ్వర్‌రావు అరెస్టుకు నిరసనగా గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఆయన అనుచరులు ఆందోళన నిర్వహించారు. జగదీశ్వర్‌రావును పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం తగదన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే ప్రాజెక్టు ప్రారంభిస్తున్నారన్నారు. ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో రంగినేని జగదీశ్వరుడు, రాముయాదవ్, గాదెల సుధారాణి, కాంతారావు, నాగన్న ఉన్నారు.

కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం

తెలకపల్లి: కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని బీఎస్పీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్ హెచ్చరించారు. మండలంలోని గట్టురాయిపాకుల గ్రామాన్ని గురువారం బీఎస్పీ నాయకులు సందర్శించారు. గట్టురాయిపాకులలో బీఎస్పీ నాయకులపై రాజేష్‌రెడ్డి అనుచరులు దాడి చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేసి పోలీసుకుల ఫిర్యాదు చేశారు. కుమార్, అంతటి నాగన్న, పృథ్వీరాజ్, భీంపాగ మల్లేష్, బాలనాగులు, విష్ణు, సైదులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఏఓకు వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం పెంచిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేస్తూ గురువారం కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. ఈ నెల 20 నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని కార్మికులు పేర్కొన్నారు. చిన్నపాగ శ్రీనివాస్, రవిందర్, గడ్డం బాలమణెమ్మ, నాగమ్మ, వరమ్మ, శివమ్మ పాల్గొన్నారు.

రూ.కోటి ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లాలోని కుమ్మెర గ్రామంలో మరణించిన రైతు అల్లోజి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని సీపీఎం జిల్లా నాయకుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం కుమ్మెర గ్రామంలోని అల్లోజి పార్థీవ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాగుకు అనువైన భూమి కాదని అధికారులు తప్పుడు రిపోర్టు కోర్టుకు ఇవ్వడంతోనే రైతు అల్లోజి మనస్తాపానికి గురై చనిపోయాడని ఇది రెవెన్యూ అధికారుల, ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. కార్యక్రమంలో అశోక్, కాశన్న, తారాసింగ్, కార్తీక్, సీపీఐ నాయకులు కృష్ణాజీ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయాకు నివాళి

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని పెద్దముద్దునూరులో అంగన్‌వాడీ ఆయాగా పనిచేస్తున్న బొజ్జమ్మ ఐసీడీఎస్ అధికారుల వేధింపుల కారణంగా మానసిక ఒత్తిడికి గురై మృతి చెందిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆరోపించారు. గురువారం ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వన్యప్రాణులను సంరక్షిద్దాం

మన్ననూర్: వన్యప్రాణులను సంరక్షిద్దామని అటవీశాఖ ఎడ్యుకేషనల్ అధికారిణి శ్వేత అన్నారు. గురువారం ప్రశాంతి నగర్ (మన్ననూర్)లోని ఓ ఇంటి ఆవరణలో ఉన్న పామును ఆమె పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

బీజేపీ పాత్ర శూన్యం



నాగర్‌కర్నూల్‌రూరల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బీజేపీ పాత్ర ఏమాత్రం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు అన్నారు. గురువారం పట్టణంలో సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా బైక్ ర్యాలీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17న కేంద్ర మంత్రి అమిత్‌షా ఏ మోహం పెట్టుకొని తెలంగాణ విమోచన సభకు హాజరవుతున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, కందికొండ గీత, నాయకుడు అశోక్, కాశన్న, తారాసింగ్, నవీన్, సుభాష్, సురేష్, నాగరాజు పాల్గొన్నారు.

గౌడ కులస్తులు ఏకం కావాలి



వెల్దండ: గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలని గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నాగరాజుగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని కొట్రలో గౌడ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ఏకం కావాలని కోరారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. అనంతరం పలువురు విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు అల్లాజీగౌడ్, యూత్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు వెంకటయ్యగౌడ్, సాయిలుగౌడ్, మల్లేష్‌గౌడ్, నాగేశ్వర్‌గౌడ్, మల్లయ్యగౌడ్, శ్రీనుగౌడ్, నర్సిహ్మగౌడ్, చందుగౌడ్, కుర్మయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

సామాజిక తనిఖీ



పెద్దకొత్తపల్లి: జాతీయ ఉపాధిహామీ పథకం పనులపై 13వ సామాజిక తనిఖీ బృందాలు 10 రోజుల పాటు గ్రామాలలో పర్యటించి ఉపాధిహామీ పథకంలో రూ.54761 ల అవినీతి జరిగినట్లు గుర్తించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ సభ సమావేశం అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. 2021 మార్చి నుంచి 2023 మార్చి వరకు రూ.5 .92 కోట్ల పనులపై సామాజిక తనిఖీ కొనసాగింది. కార్యక్రమంలో పాలిటి కంట్రోల్ అధికారి కృష్ణారెడ్డి, అంబూర్స్‌మెన్ జంగయ్య, ఎస్సార్పీ శ్రీనివాసులు, ఎంపీడీఓ కృష్ణయ్య, ఎంపీటీసీ మేకల గౌరమ్మ, వైస్ ఎంపీపీ దీపిక ఉన్నారు.

ముందస్తు అరెస్ట్

పెద్దకొత్తపల్లి: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను సందర్శించేందుకు వెళ్తున్న కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌రావును ముష్టిపల్లిలోని ఆయన ఫాంహౌస్‌లో గురువారం ఎస్‌ఐ రాజు ముందస్తు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జగదీశ్వర్‌రావు అరెస్ట్ నిరసనగా పెద్దకొత్తపల్లి బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాస్తారోకో ధర్నా చేశారు. మండల అధ్యక్షుడు కృష్ణయ్య, ముష్టిపల్లి ఎంపీటీసీ ఖాజా, సర్పంచ్ బంగారమ్మ, కురుమయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, జంగయ్య, పాపిరెడ్డి, రసూల్, బాలపీర్ పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

దోమలపెంట: ఈగలపెంటలోని డీఏవీ ఆంగ్ల పాఠశాలలో గురువారం హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ పద్యాలు, కవిత్వాలు వినిపించి వారు రచించిన ఛార్టులను నోటీస్ బోర్డుపై ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1949వ సంవత్సరంలో సెప్టెంబర్ 14న హిందీని అధికార భాషగా గుర్తించిందన్నారు. టీచర్లు వనజ, హేమ పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని లింగాల, అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత పాఠశాలల్లో గురువారం 'హిందీ దివస్'ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్‌ఎంలు శేఖర్, తాహెర్‌పాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని కేకేరెడ్డి పాఠశాలతో పాటు సిద్ధార్థ విద్యాలయంలో హిందీ దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, విజయ్‌గౌడ్, రఘురాంరెడ్డి, భాషా, అర్పిత, పర్వీన్, షాహీన్, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కోడేరు: మండలంలోని ఎత్తంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, వివిధ పార్టీల నాయకులు గురువారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, బూరిరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు ఆదర్శం



స్కూటీపై మొక్కను పాఠశాలకు తీసుకెళ్తున్న హెచ్‌ఎం

ఉప్పునుంతల మండలంలోని కాంసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంజి చంద్రశేఖర్ పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతున్నారు. తన 30 ఏళ్లలో వృత్తి జీవితంలో పనిచేసిన అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటారు. ఈ క్రమంలో గురువారం అచ్చంపేటలో మొక్కల వ్యాపారి వద్ద మహాగ్రణి (భూమధ్య రేఖ) ప్రాంతంలో పెరిగే మొక్కను చూసి వెంటనే రూ.250 కొనుగోలు చేసి.. స్కూటీపై పెట్టుకుని 13 కి.మీల దూరంలోని ఉన్న కాంసానిపల్లి పాఠశాలలో నాటుతానని 'సాక్షి'కి చెప్పారు.

– అచ్చంపేట రూరల్

సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

చారకొండ: సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండలంలోని జూపల్లి గ్రామ శివారులో మోర్య రంగాప్రసాద్ వ్యవసాయ క్షేత్రంలో(ఐప్రాంప్స్) ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయం, తేనెటిగల పేపకం, తేనే ఉత్పత్తిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దంపతులు హాజరయ్యారు. శిక్షకుడు రమేష్ తేనెటీగలు, తేనెఉత్పత్తిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీబీఆర్ ట్రస్టు చైర్మన్ అమల, సేంద్రియ వ్యవసాయకులు ఉర్మిల, సత్యపాల్, మణిరామ్, అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికడదాం

తెలకపల్లి: బాల్య వివాహాలు అరికడదామని కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్యలో 2వ గ్రామ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు.సునీత, సాహేరా, రమాదేవి, ఆఫ్రీన్, వీఓఏ పర్వత్‌బేగం పాల్గొన్నారు.

బీసీ ఏలో చేర్చాలి

తెలకపల్లి: ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలని మత్స్యకారుల సంఘం జిల్లా నాయకుడు హరికృష్ణ అన్నారు. గురువారం మండలంలోని మత్స్యకారుల సమావేశం నిర్వహించారు. పండుగ సాయన్న, కానిస్టేబుల్ కిష్టయ్యల జీవిత చరిత్రలను పాఠ్యప్రణాళికలో చేర్చాలని కోరారు. అనంతరం ఏకగ్రీవంగా మత్స్య సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు.

పేరు నమోదు తప్పనిసరి

అమ్రాబాద్: వినాయక మండపాల ఏర్పాటుకు పేరు నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఎస్‌ఐ తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిర్వాహకులు తమ పేర్లను పోలీస్ పోర్టల్‌లో వివరాలు పొందుపరచాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

మన్ననూర్: డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పుట్టిన రోజు పురస్కరించుకుని ఎస్సీసెల్ యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాసర్‌దర్గా సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని యువకులు తీర్మానం చేశారు. కార్యక్రమంలో మధు, పాండు, శేఖర్, రంజిత్, పవన్, భరత్, శరత్, దేవేందర్, వెంకటేష్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించుదాం

తాడూరు: ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీని గద్దె దించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కేవీపీఎస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రసన్న, చంద్రయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా తీరాన సినిమా షూటింగ్



పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరం, సోమశిల, మంచాలకట్ట, వేముకల్ గ్రామాల కృష్ణానది తీరంలో రెండు రోజుల నుంచి డైరెక్టర్ వినాయక్‌మహాదేవన్ ఆధ్వర్యంలో చిత్రీకరిస్తున్నారు. హీరో వినాయక్, హీరోయిన్ హారతి నటిస్తున్న చిత్రం అసుర బలి నిర్మాత సాయిసదన్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో సినిమా నిర్వహిస్తున్నట్లుగా డైరెక్టర్ వినాయక్ తెలిపారు. కార్యక్రమంలో పలు చిత్రనటులు, వినయ్, సందీప్, బానుసిరీష్, బబ్లూ పాల్గొన్నారు.

క్లుప్తంగా

విజయవంతం చేయాలి

కల్వకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించనున్న విజయభేరి సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కాంగ్రెస్ కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణం నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఇంటి నిర్మాణ సామగ్రి పంపిణీ

కల్వకుర్తిరూరల్: మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన నీలమ్మకు గురువారం ఇంటి నిర్మాణ సామగ్రిని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పంపిణీ చేశారు. గతంలో గ్రామంలో ఇచ్చిన హామీ మేరకు సిమెంట్, ఇసుక, ఇటుకలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళ నీలమ్మ ట్రస్ట్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన శ్రీనివాసులు కొన్నిరోజుల కిందట మృతిచెందాడు. గురువారం విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన మిత్ర ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికం సాయం అందజేశారు.

పుస్తకాల వితరణ

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు పట్టణానికి చెందిన రచయిత సురేష్ రచించిన పుస్తకాలను ఆయన స్వయంగా వితరణ చేశారు. గురువారం కళాశాల ప్రాంగణంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మల్లేష్‌కు పోటీపరీక్షల కోసం ప్రత్యేకంగా రచించిన 'భారత రాజ్యాంగం అవలోకనం' పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా రాములు

చారకొండ: ప్రజాపార్టీ అచ్చంపేట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చారకొండ మండల కేంద్రానికి చెందిన కొండపల్లి రాములు గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు దాసరి అజయ్ కుమార్ యాదవ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రాథమిక వైద్య శిబిరాల ఏర్పాట్లపై సమీక్ష

కొల్లాపూర్ రూరల్: సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సమీపంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్ ప్రాజెక్టు దగ్గర సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పోగ్రాం అధికారి రాజశేఖర్, డాక్టర్ శ్రీనివాసులు, చంద్రశేఖర్, ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

కల్వకుర్తిరూరల్: ఆశావర్కర్లకు కనీస వేతనంతోపాటు ఉద్యోగభద్రత కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం టీఎన్‌జీఓ భవనంలో రఘుపతిపేట సీహెచ్‌ఓ శ్రీనుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రఫికా, సుల్తానా, వెంకటమ్మ, ఇందిరాజ్యోతి, హసీన, విద్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీ అవార్డు అందజేత

బిజినేపల్లి: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 గ్రామ పంచాయతీ అవార్డును రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా అప్పాజీపల్లి ఎంపికైంది. గురువారం హైదరాబాదులోని రాజేంద్రనగర్లో తెలంగాణ స్టేట్ ఇంటిగ్రేటివ్ రూరల్ డెవలప్‌మెంట్ గోల్డెన్ జూబ్లీలో మంత్రి ఎర్రబెల్లి చేతుల మీదుగా సర్పంచ్ తిరుపతమ్మ అవార్డు అందుకుంది.

సీఎం పర్యటనను అడ్డుకుంటాం

కొల్లాపూర్: పట్టణంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభను అడ్డుకుంటామని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ గగనం శేఖరయ్య అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు పనులు పూర్తికాకుండా ఈ నెల 16న సీఎం కేసీఆర్ ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. కారంగి బ్రహ్మం, కాటం విష్ణుతేజ, సత్యనారాయణగౌడ్, ప్రకాష్, పోతుగంటి బాలకృష్ణుడు, శివశంకర్, దాసు, మధు పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భవపై అవగాహన

అచ్చంపేట రూరల్: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వరకు ఆయుష్మాన్‌భవ సభలు, మేళాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ తారాసింగ్ ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఓ పంక్షన్ హాలులో వైద్య సిబ్బందికి ఆయుష్మాన్‌భవపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా హమీద్

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన హమీద్‌ను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా హమీద్‌ను నియమించారు. ఈమేరకు మండల కేంద్రంలో గురువారం ఉమ్మడి జిల్లా మైనార్టీ విభాగం ఇన్‌చార్జ్ జహీర్ అక్తర్ నియమాక పత్రం అందజేశారు. సీడబ్ల్యూసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణలకు, జహీర్ అక్తర్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.